పత్రికా ప్రకటన

# ఉద్యోగులు సమ్మెకు వెళ్ల వద్దు చర్చలకు రావాలి

- సమ్మె పరస్పర విధ్వంసకారి, దాని వల్ల ఎవరికీ ప్రయోజనం ఉండదు
- మంత్రుల బృంధం దృష్టికి ఖచ్చితమైన సమస్యలను తెచ్చి పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవచ్చు

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.సమీర్ శర్మ

అమరావతి, ఫిబ్రవరి 3: నూతన పిఆర్సి అమలు అంశంలో ప్రభుత్వ ఉద్యోగులు సమ్మెకు వెళ్లాల్సిన అవసరం లేదని, చర్చలకు వస్తే పరస్పర అంగీకారంతో సమస్యలను అన్నింటినీ పరిష్కరించుకోవచ్చని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.సమీర్ శర్మ పేర్కొన్నారు. గురువారం అమరావతి సచివాలయం 5వ బ్లాకులో ఆర్థికశాఖ అధికారులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమ్మె పరస్పర విధ్వంసకారని, దాని వల్ల ఎవరికీ ప్రయోజనం ఉండదు అనే విషయాన్ని ఉద్యోగులు గుర్తించాలని విజ్ఞప్తిచేశారు. మానవ వనరుల వ్యవహారంలో ఖచ్చితమైన పత్రం (Document) ఏమీ ఉండదని, నూతన పిఆర్సి అమల్లో ఏమన్నా క్రమరాహిత్యాలు (Anomalies) ఉంటే వాటిని సరిదిద్దేందుకే మంత్రుల బృంధాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. ఉద్యోగులు ఖచ్చితమైన సమస్యలను మంత్రుల బృంధం దృష్టికి తెచ్చి పరస్పర చర్చలు, అంగీకారంతో వాటిని పరిష్కరించుకోవచ్చు అని స్పష్టం చేశారు.

గత పిఆర్సిలతో పోల్చుకుంటే ఈ 11 వ పిఆర్సిలో 2019 జూలై నుండి 2021 డిశంబరు వరకు అంటే అత్యధికంగా 30 మాసాలు పాటు ఉద్యోగులకు 27 శాతం ఐ.ఆర్. క్రింద దాదాపు రూ.17,918 కోట్ల మేర చెల్లించడం జరిగిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.సమీర్ శర్మ తెలిపారు. అదే గతంలో అయితే 7 వ పిఆర్సిలో 11 శాతం ఐ.ఆర్.ను 10 మాసాల పాటు, 8 వ పిఆర్సిలో 8.5 శాతం ఐ.ఆర్.ను ఒక నెలపాటు, 9 వ పిఆర్సిలో 15 శాతం ఐ.ఆర్.ను అక్టోబరు 2008 నుండి మరియు 7 శాతం ఐ.ఆర్.ను జనవరి 2009 నుండి పెరసి మొత్తం 17 మాసాల పాటు మరియు 10 వ పిఆర్సిలో 27 శాతం ఐ.ఆర్.ను 14 మాసాల పాటు ఉద్యోగులకు చెల్లించడం జరిగిందన్నారు. తెలంగాణాలో మాదిరిగా ఇక్కడ కూడా ఐ.ఆర్. ఇవ్వకుండా డి.ఏ. ఇచ్చి పిఆర్సి ప్రకటిస్తే ఐ.ఆర్. సర్ధుబాటు సమస్య ఉత్పన్నమయ్యేది కాదని ఆయన తెలిపారు. ఇటు వంటి పరిస్థితుల్లో భవిష్యత్తులో ఐ.ఆర్.ను ప్రకటించేందుకు ప్రభుత్వాలు భయపడే పరిస్థితులు ఉత్పన్నమవుతాయనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. పేతనాలు చెల్లింపులో డి.ఏ., హెచ్.ఆర్.ఏ., ఐ.ఆర్. వంటివి దాదాపు పది బాగాలు ఉంటాయని, వాటిని విడివిగా లెక్కించ కుండా మొత్తం మీద మాత్రమే చూసినప్పుడు పేతనాల్లో పెరుగుదల కనిపిస్తుందని ఆయన తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం గత మూడేళ్లగా 15 శాతం కూడా పెరగలేదని, దానికి తోడు మూడో పేవ్ లో ఒమిక్రాన్ ముప్పు వల్ల భారీగా బడ్జెట్ ను ప్రభుత్వం పెచ్చించాల్సిన పరిస్థితులు ఏర్పడు తున్నాయని ఆయన తెలిపారు. ఏదేమైనా, ఉద్యోగులు తమ సమస్యలను పరస్పర చర్చలు, అంగీకారాల ద్వారా

పరిష్కరించేందుకు మంత్రుల బృంధం సిద్దంగా ఉందని, ఖచ్చితమైన సమస్యలను ఆ బృంధం దృష్టికి తెచ్చి సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

ఆర్ధికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ మాట్లాడుతూ ప్రభుత్వం చెల్లించిన ఐ.ఆర్. ఎక్కువ శాతమే కాకుండా, కాల పరిధికూడా చాలా ఎక్కువగా ఉందన్న విషయాన్ని అందరూ గుర్తించాల్సి ఉందన్నారు.

ఆర్ధికశాఖ ముఖ్యకార్యదర్శి(హెచ్ఆర్)శశిభూషణ్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రివైజ్డు పే స్కేల్స్-2015 మరియు రివైజ్డు పే స్కేల్స్-2022 ను సరిపోలుస్తూ తద్వారా రివైజ్డు పే స్కేల్స్-2022 లో ఉద్యోగుల స్థూల జీతాల్లో పెరుగుదలను వివరించారు. రివైజ్డు పే స్కేల్స్-2015 మరియు రివైజ్డు పే స్కేల్స్-2022 ను సరిపోలుస్తూ ఒక ప్రచురుణ మాధ్యంలో తప్పుగా వివరించిన అంశాన్ని ఆయన ఎత్తి చూపారు. ఐ.ఆర్. ప్రకటించేటప్పుడే పిఆర్సి ఫిట్మెంట్ లో ఏమన్నా హెచ్చుతగ్గులు ఉంటే ఆ వ్యత్యాసాన్ని సర్ధుబాటు చేస్తామని సంబందత జి.ఓ.లో స్పష్టంగా పేర్కొనడం జరిగిందని ఆయన తెలిపారు. ఏది ఏమైనప్పటికీ, పిఆర్సి అమల్లో ఏమన్నా క్రమరాహిత్యాలు (Anomalies)  ఉంటే వాటిని సరిదిద్దేందుకే అనామలీస్ కమిటీని ప్రభుత్వం నియమిస్తుందని, పిఆర్సి అమలు తర్వాతే  ఈ అనామలీస్ కమిటీని ప్రభుత్వం నియమించే అవకాశం ఉందని ఆయన స్పష్టంచేశారు.

ఈమీడియా సమావేశంలో రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ టి.విజయ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

(ప్రచార విభాగం సమాచారశాఖ అమరావతి సచివాలయం వారిచే జారీ చేయడమైనది)